JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 252
పేజీలు : 8 | వెల : 5
మేడ్చల్ - మల్కాజిగిరి | శనివారం 07-02-2026
Medchal - Malkajgiri | Saturday 07-02-2026
Follow: jayabherinews
Vol. 02 | Issue 252 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఇటీవల విధి నిర్వహణలో ధైర్య సాహసాలు ప్రదర్శించి దుండగుల దుశ్చర్య కారణంగా మరణించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య, గత సంవత్సరం అక్టోబర్ లో విధి నిర్వహణలో భాగంగా దుండగుల చేతిలో మరణించిన పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబాలకు కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున చెక్కు ద్వారా అందజేశారు.

తెలంగాణ యూనివర్సిటీ, డిచ్ పల్లి లో ఎస్సీ బాలురు & బాలికల హాస్టల్ల నిర్మాణం. తెలంగాణ యూనివర్సిటీలో ఇండోర్ స్టేడియం నిర్మాణం. తెలంగాణ యూనివర్సిటీ, డిచ్ పల్లి లో సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం. తెలంగాణ యూనివర్సిటీ లో ఆడిటోరియం, పరిపాలనా భవనం, సీఎస్ఈ భవనం విస్తరణకు శంకుస్థాపన. గిరిజన సంక్షేమ శాఖ – ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్వాయిలో సిబ్బంది నివాస గృహాలు, అదనపు సౌకర్యాల నిర్మాణం. ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం. నిజామాబాద్ జిల్లాలో గాంధీనగర్ నుండి బినోలా రోడ్డు, పీడబ్ల్యూడీ & జేఎన్ఎన్ రోడ్డు నుండి సిరన్‌పల్లి మీదుగా నిజాంపూర్ వరకు రోడ్డు వెడల్పు పనికి శంకుస్థాపన. స్వయం సహాయక సంఘాలకు రూ.200 కోట్ల బ్యాంక్ లింకేజ్ చెక్కుల పంపిణీ.

# ఇక్కడి వ్యవసాయం దేశానికే ఆదర్శం

జయభేరి, నిజామాబాద్ :

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో రూ. 600 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (ప్రతి పాఠశాలకు రూ. 200 కోట్ల చొప్పున) నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. "ప్రజాపాలన - ప్రగతిబాట" కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడంలో ప్రజలందరి సహకారం కావాలని కోరారు. ఈ వేదికగా ఇందూరు జిల్లా మహిళా సమాఖ్య (1614 స్వయం సహాయక సంఘాలు) కు రూ. 200 కోట్ల బ్యాంకు లింకేజీకి సంబంధించిన చెక్కును అందించారు.

"నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి మారుపేరు. ఇక్కడి వ్యవసాయం దేశానికే ఆదర్శం. ఈ జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, అదనంగా నిధులు మంజూరు చేయడానికి శాయశక్తులా కృషి చేస్తా. జిల్లా అభివృద్ధికి నూటికి నూరు శాతం ప్రయత్నిస్తా" అని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన కార్యక్రమాలు.. రూ. 20 కోట్లతో తెలంగాణ యూనివర్సిటీ దిచ్‌పల్లిలో ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థుల హాస్టల్ భవనాల నిర్మాణం. గిరిజన సంక్షేమ శాఖ - ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఇందల్‌వాయిలో సిబ్బంది నివాస గృహాలు (స్టాఫ్ క్వార్టర్స్), అదనపు సౌకర్యాల నిర్మాణానికి సంబంధించిన పనులు. ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ YIIRS నిర్మాణం. రూ. 8.60 కోట్లతో తెలంగాణ యూనివర్సిటీలో బాలికల హాస్టల్ నిర్మాణం. అలాగే యూనివర్సిటీలో 1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం. రూ. 43 కోట్ల అంచనా వ్యయంతో వర్సిటీ ఆడిటోరియం, పరిపాలనా భవనం, సీఎస్ఈ భవనాల విస్తరణ పనులు. రూ. 18 కోట్లతో చేపట్టిన యూనివర్సిటీ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం. రూ. 21 కోట్ల అంచనా వ్యయంతో నిజామాబాద్ జిల్లాలో గాంధీనగర్ నుండి బినోలా రోడ్డు వరకు (0/0 కి.మీ నుండి 5/8 కి.మీ), పీడబ్ల్యూడీ & జేఎన్ఎన్ రోడ్డు నుండి సిరన్‌పల్లి మీదుగా నిజాంపూర్ వరకు (0/0 కి.మీ నుండి 8/2 కి.మీ) రోడ్డు వెడల్పు పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సభలో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 12న ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత


2 లో



## హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలి

జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 6 :

ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సగటు హిందువు మనస్తత్వంలో మార్పు రావాలని, భయంతో లేదా సౌలభ్యం కోసం ...మిగతాది 2 లో

## రేవంత్ ట్రాప్ ప్రమాదకరం

- పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్
- రేవంత్ రెడ్డి తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు



జయభేరి, మెదక్, ఫిబ్రవరి 6 :

కేవలం తన వైఫల్యాలను హామీల అమలును కప్పిపుచ్చుకోవడానికి కీలకమైన మున్సిపల్ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్ల ...మిగతాది 2 లో



## మీకు చేతకాకపోతే చెప్పండి

- స్పీకర్ కు సుప్రీం ఫైనల్ వార్నింగ్

జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 :

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు చివరి అవకాశమిచ్చింది. ఈ అంశంపై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన గడువు విధించింది. నిర్ణీత గడువులోగా నిర్ణయం ప్రకటించకపోతే కోర్టు ధిక్కరణగా ...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## మీకు చేతకకాపోతే చెప్పండి

పరిగణించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని గత విచారణలో వ్యాఖ్యానించిన కోర్టు, ఈసారి మరింత కఠినంగా వ్యవహరించింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇప్పటికే విచారణ జరుపుతున్నారని కోర్టుకు తెలిపారు. ఒక ఎమ్మెల్యే పిటిషన్‌పై విచారణ పూర్తయిందని, మరో ఇద్దరిపై ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడానికి మరింత సమయం కావాలని ఆయన కోరారు. ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తుది అవకాశంగా మూడు వారాల గడువు మంజూరు చేసింది. ఈ గడువు తర్వాత తదుపరి విచారణ జరుపుతామని పేర్కొంటూ, కేసును మూడు వారాలకు వాయిదా వేసింది.

## రేవంత్ ట్రాప్ ప్రమాదకరం

దండకం అందుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడవద్దని తెలంగాణ సమాజానికి, గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన శిల్పి ఆయనేనని కొనియాడారు. కేసీఆర్ ఎప్పుడూ బిరుదుల కోసం, సన్మానాల కోసం పాకులాడలేదని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు, సంక్షేమమే ఆయనకు నిజమైన సత్కారమని కేటీఆర్ స్పష్టం చేశారు.

నేడు అధికార గర్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ వ్యక్తిత్వంపై విషం చిమ్ముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద జరుగుతున్న దాడి కాదని, తెలంగాణ ఉద్యమ చరిత్ర మీద జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది వార్డుల్లోని మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీదనే కానీ, రేవంత్ రెడ్డి తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పార్టీ శ్రేణులు ఎవరూ పడకూడదని ఆయన హెచ్చరించారు. ప్రజల కన్నీటిని తుడిచే దిశగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం సాగాలని, అబద్ధపు ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఎరువుల కోసం క్యూ లైన్లలో రైతులు పడుతున్న పాట్లు, రైతు భరోసా అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల కోరల్లో చిక్కుకున్న అన్నదాతల కష్టాల గురించి గొంతెత్తాలని సూచించారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక చదువులు ఆగిపోతున్న బిడ్డల వేదనకు, గురుకులాల్లో విషాహారం తిని అల్లాడిపోతున్న పసి ప్రాణాలకు రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వీటన్నింటిపై ఆయన్ని గల్లా పట్టి అడగాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, డీఏలు, పీఆర్సీ లేక నలిగిపోతున్న ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిలబడాలని పార్టీ నేతలకు కేటీఆర్ కోరారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, తెలంగాణ నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్న రేవంత్ రెడ్డి ద్రోహాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల తీర్పే కేసీఆర్‌కి ఇచ్చే అసలైన గౌరవమని, పదేళ్ల ఉజ్వల ప్రగతి తర్వాత ఈ రెండేళ్లలో తెలంగాణ అనుభవిస్తున్న ఈ దుర్గతికి కారణాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. చివరగా, తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఒక ధ్రువతార అని, ఆయన కీర్తి నిరంతరం వెలుగులీనుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇది ఒక గ్రహణ కాలమని, రేవంత్ అనే రాహువు నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి బిడ్డపై ఉందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## హిందూ ధర్మాన్ని రక్షించకోవాలి

మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే. మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

## 40 మంది గిరిజనులకు 'ఆధార్' లేక ప్రభుత్వపథకాలకు దూరం

జయభేరి, రుద్రవరం :

రుద్రవరం మండలం చిన్నయ్య స్వామి చెంచుగూడెం గ్రామంలో 60 కుటుంబాలు ఉన్న గిరిజన వాడలో 40 మంది చెంచులకు ఆధార్ కార్డు లేక ప్రభుత్వం పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని రుద్రవరం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో గ్రామ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె వారి సహాయ సహకారాలతో పౌల్ట్రీ డెవలప్మెంట్ ద్వారా ఉచితంగా కోళ్లను పంపిణీ చేయాలని చెంచుగూడెం ను సందర్శించి అర్హులైన వారిని ఎన్నుకోవాలని సర్వే చేపట్టామన్నారు. ఇందులో భాగంగా దాదాపు 60 కుటుంబాలు ఉన్న గ్రామంలో సుమారు 40 మంది గిరిజనులకుఆధార్ కార్డులు లేవని మా సర్వేలో తేలిందన్నారు. వీరికి ప్రభుత్వ నుండి వచ్చే పథకాలు అందగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మేము చేపట్టిన పౌల్ట్రీ డెవలప్మెంట్ కార్యక్రమానికి ముఖ్యంగా ఆధార్ కార్డు ఉన్నవారే అర్హులు కాబట్టి వారు కచ్చితంగా ఆధార్ కార్డు పొందాలని త్వరలో గిరిజన కుటుంబాలఅభివృద్ధికి మేలు జాతి కోళ్లను పంపిణీ చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కనుక ఆధార్ కార్డు లేని ప్రతి ఒక్కరు సంబంధిత అధికారుల దగ్గరికి వెళ్లి వెంటనే ఆధార్ కార్డు పొందాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ దుర్గాప్రసాద్, ఏ హెచ్ ఏ బాలు నాయక్, అధిక సంఖ్యలో చిన్నయస్వామి చెంచుగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోడీ మ్యాజిక్...

**ఏకకాలంలో పరస్పర శత్రువులతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం, వ్యాపార వాణిజ్య బంధాలు కొనసాగించడం, ఇరు దేశాల నుంచి ప్రశంసలు పొందడం ఇటీవలి కాలంలో ఈ ఘనతను మన ప్రధాని నరేంద్రమోదీ సాధించారు. ఇటీవల మోదీ సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ప్రశంసలు పొందారు. తర్వాత ఇరాన్ వెళ్లారు. ఇరాన్ మోదీకి ఏకంగా అత్యున్నత పురస్కారం ప్రదానం చేసింది. రెండు దేశాలు నరేంద్రమోదీ, భారత్ గురించి గౌరవంగా మాట్లాడతాయి.**




ఇజ్రాయెల్, పాలస్తీనా బద్ధ శత్రువులు, మోదీ ఇజ్రాయెల్ వెళ్లారు. అత్యున్నత పురస్కారం పొందారు. మోదీ మై ఫ్రెండ్ అని నెతన్యాహుతో అనిపించుకున్నారు. తర్వాత పాలస్తీనాకు వెళ్లారు. అక్కడి ప్రభుత్వ ప్రశంసలు పొందారు. అనేక వాణిజ్య ఒప్పందాలు చేసుకుని వచ్చారు. తాజాగా జనవరి 30న భారత్ దేశంలో కీలక సమావేశం జరిగింది. భారత అరబ్ దేశాలకు సంబంధించిన కీలక సమావేశం ఇది. 22 ముస్లిం దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాల మంత్రులు మన దేశంలో సమావేశం అయ్యారు. భారత్, యూఏఈ అధ్యక్షతన హైదరాబాద్ హౌస్‌లో ఈ భేటీ జరిగింది. ఇండో అరబ్ ఫారన్ మినిస్టర్స్ కాంక్లేవ్‌లో విదేశీ వ్యవహారాల మంత్రులు సెక్రెటరీలు పాల్గొన్నారు. సౌదీ-యూఏఈ మధ్య యెమెన్‌లో టెన్షన్స్ (హూతీ దాడులు), ఇరాన్‌పై చాలా అరబ్ దేశాల వ్యతిరేకత. తుర్కీ, పాకిస్తాన్, సౌదీ ఇస్లామిక్ నాటో ఏర్పాటు చేస్తుంటే, గాజాలో ట్రంప్ చేతిలో ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ దింపే ప్రయత్నాలు. ఇటువంటి సమయంలో 22 దేశాల మంత్రులు, సెక్రెటరీలు భారత్‌లో సమావేశం కీలకంగా మారింది. సదస్సు తర్వాత ఇజ్రాయెల్ మోదీకి ఆహ్వానం పంపింది. రక్షణ, ఆయుధ సహకారం భారత్‌తోనే పరిమితమని ప్రకటన చేసింది. ఇక పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సెన్ ఆగా బెకియాన్ షాహీన్ సదస్సుకు హాజరై గాజా పునర్నిర్మాణంలో భారత్ పాత్ర కోరారు. 'భారత్ మాత్రమే ఇది చేయగలదు' అని ఆశాభావం. పాకిస్తాన్‌ను పక్కనపెట్టి భారత్‌పై విశ్వాసం ప్రకటించడం మోదీ విజయం ఈ సదస్సును చూసి మన పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో కడుపు మండుతోంది.

పాక్ గాజా ఫోర్స్‌లో చేరాలా లేదా అని సంకీర్ణంలో ఉంది. భారత్ 22 ముస్లిం దేశాలను ఏకతాటిపైకి తీసుకురావడం, కీలకంగా మారింది. ఇది మోదీ డిప్లొమసీ శైలి. శత్రువుల మధ్య స్నేహం చిగురింపజేయడం పొరుగుదేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఈ సదస్సు వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తుంది. మధ్యప్రాచ్యంలో భారత్ ప్రభావం పెరుగుతుంది. భారత్ రాజకీయ బలాన్ని తెలియజేస్తోంది. మోదీ ఈ డైనమిక్ బ్యాలెన్స్‌తో భారత్‌ను గ్లోబల్ ఫోరంలో ముందుంచారు. ప్రపంచంలో 57 ముస్లిం దేశాలు ఉన్నాయి. ఇవి నాటో తరహా కూటమిగా ఏర్పడేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్‌కు ఇస్లామిక్ నాటో అవసరమైంది. ఈమేరకు చాలా దేశాలతో పాకిస్తాన్ సంప్రదింపులు జరిపింది. కానీ ఇస్లామిక్ నాటో కొలిక్కి రావడంలేదు. ఈ క్రమంలో సౌదీ అరేబియా, టర్కీతో పాకిస్తాన్ డిఫెన్స్ డీల్ చేసుకుంది. మూడు కలిసి కూటమిగా ఏర్పడ్డాయి. దీంతో ఇస్లామిక్ నాటోకు అడుగు పడినట్లు పాకిస్తాన్ ప్రచారం చేస్తోంది. ఈ తరుణంలో టర్కీ షాక్ ఇచ్చింది. పాకిస్తాన్, సౌదీ అరేబియా, టర్కీ మధ్య ఒప్పందం మొదట బంగ్లాదేశ్‌తో కలిపి ఊహించబడింది. తర్వాత ఈ మూడు దేశాలకు మారింది. ఆయుధాల సరఫరా ఆధారంగా ఏర్పడింది. సౌదీ అరేబియా పాకిస్తాన్‌పై ఆధారపడి, అవసర సైనిక సహాయం కోరుతోంది. యూఏఈ, హూతీల మధ్య ఘర్షణల నేపథ్యంలో సౌదీ అరేబియాకు అదనపు సైన్యం అవసరం.

పాకిస్తాన్ నుంచి అద్దె స్థాయిలో సైనికులను తీసుకురావాలని భావిస్తోంది. ఈ సందర్భంలో టర్కీతో ఆయుధాల ఒప్పందం ఏర్పడింది. టర్కీ తాజా ప్రకటనలో ఈ ఒప్పందం ఆయుధాల అమ్మకానికి మాత్రమేనని స్పష్టం చేసింది. పాక్, సౌదీకి సామర్థ్యం ఆధారంగా ఆయుధాలు సరఫరా చేస్తామని తెలిపింది. నాటో లేదా సైనిక అలయన్స్ రకం కాదని స్పష్టం చేసింది. తాము యూరోపియన్ యూనియన్‌లో ఉన్నామని వెల్లడించింది. సౌదీ అవసరాలకు పాక్ సైనిక మద్దతు, టర్కీ ఆయుధాలు అందించడం వ్యాపార లాభాలకు మార్గం. ఇది సైనిక కూటమి కాకుండా ఆర్థిక-సాంకేతిక సహకారంగా మారింది. మరో వైపు ఈజిప్ట్ నుంచి వచ్చిన ప్రతిపాదనలో సైన్యం, వైమానిక దళం, కమాండో యూనిట్ల మధ్య మెరుగైన సమన్వయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు సమగ్ర ట్రైనింగ్, లాజిస్టిక్స్, సైనిక వ్యవస్థలను ఏర్పాటుచేయడం కూడా ఉన్నాయి. అలాగే, సభ్య దేశాలు, సైనిక నాయకత్వంతో సంప్రదింపుల ఆధారంగా సైనిక బలగాలను ఉపయోగించడానికి అనుమతి ఇవ్వనున్నారు. లెబనీస్ మీడియా సంస్థ అల్ అఖ్బర్ కథనం ప్రకారం, ఈజిప్ట్ ఈ రకమైన సైనిక సంకీర్ణానికి 20,000 మంది సైనికులను అందజేస్తామని ప్రతిపాదనలో పేర్కొంది. అయితే సౌదీ అరేబియా సహకారంపరంగా రెండో అతిపెద్ద దేశం అవుతుంది. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్‌సిసి దీని గురించి అనేక దేశాలతో మాట్లాడారు. ఈ రకమైన సైనిక సమన్వయాన్ని ఈ ప్రాంతంలోని దేశాలు ఇంతకుముందూ చూశాయి మొదటి గల్ఫ్ యుద్ధం లేదా ఇజ్రాయెల్‌పై జరిగిన అనేక యుద్ధాలలో. అరబ్, ఇస్లామిక్ దేశాల మధ్య ఇటువంటి సైనిక కూటమిని సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్ బాగ్దాద్ ఒప్పందం అని పిలిచేవారు. ఇది 1955 నుంచి 1979 వరకు కొనసాగింది. దోహాలో ఇజ్రాయెల్ దాడిపై అరబ్ దేశాల నుంచి తీవ్ర స్పందన వచ్చింది.

ఈ ప్రాంతంలో ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు కలిగి ఉన్న యూఏఈ కూడా విమర్శించింది. ఇరాక్ ప్రధానమంత్రి మొహమ్మద్ షియా అల్‌సుదానీ కూడా 'ఇస్లామిక్ సైనిక కూటమి' ఏర్పాటుకు పిలుపునిచ్చారు. తుర్కిష్ ప్రభుత్వ ప్రసార సంస్థ టీఆర్టీ వరల్డ్ కథనం ప్రకారం, గాజా, ఖతార్‌లలో ఇజ్రాయెల్ ఇటీవలి చర్యలకు సమిష్టి ప్రతిస్పందన అవసరమని సూదానీ సూచించారు. దోహాపై జరిగిన వైమానిక దాడిలో ఐదుగురు హమాస్ సభ్యులు, ఒక ఖతార్ భద్రతా అధికారి చనిపోయారని, ఇది "అంతర్జాతీయ చట్టం దిగ్భ్రాంతికరమైన ఉల్లంఘన" అని, ఇజ్రాయెల్ చర్యలు మొత్తం ప్రాంత భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆయన అన్నారు "ముస్లిం దేశాలు కలిసి వచ్చి తమను తాము రక్షించుకోగల ఉమ్మడి భద్రతా దళాన్ని ఏర్పాటు చేయలేకపోవడానికి ఎటువంటి కారణం లేదు" అని అల్ జజీరా ఛానెల్‌తో సుదానీ అన్నారు. అరబ్, ఇస్లామిక్ దేశాలు రాజకీయ, భద్రతా, ఆర్థిక స్థాయిలో సమగ్ర భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## 12న ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 7 :



తెలంగాణ చరిత్రలో మాజీ సిఎం కెసిఆర్ కు ఒక పుస్తకమే ఉంటుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కెసిఆర్ చరిత్రను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. హైదరాబాద్ లో జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాలో మాట్లాడుతూ..కెసిఆర్ ను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం సిఎం రేవంత్ రెడ్డికి లేదని, కెసిఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే రేవంత్ రెడ్డి తిడుతున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ సీరియల్ ఎప్పుడు పూర్తవుతుందో ప్రభుత్వం చెప్పాలని.. చిన్నచేప డిఎస్పి ప్రణీత్ రావుపై చర్యలు తీసుకున్నారని మండిపడ్డారు. ప్రణీత్ రావుకు ఆదేశాలిచ్చిన పెద్ద చేపలపై చర్యలు తీసుకోరా? అని కవిత ప్రశ్నించారు. పార్టీ ఏర్పాటు ప్రక్రియ 3 నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. పార్టీ ఆవిర్భావానికి మంచి ముహూర్తం కోసం చూస్తున్నామని, బిసిల అంశంలో బిఆర్ఎస్ ఏనాడు చిత్తశుద్ధితో వ్యవహరించలేదని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ కు ఓటు వేయాలో.. వద్దో.. బిసిలు ఆలోచించుకోవాలని సూచించారు. తాను అసంబద్ధంగా మాట్లాడితే ప్రజలే ప్రశ్నిస్తారని, ఎవరు సమాధానాలు దాటవేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద నాయకులు బిఆర్ఎస్ పార్టీని గాలికి వదిలేశారా? అని కృష్ణార్జునులు రాష్ట్రమంతా ఎందుకు పర్యటించటం లేదని రాష్ట్రమంతా ప్రచారం చేయట్లేదంటే.. రాష్ట్రస్థాయి నేతలు కారా? అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రచారం అంత యాక్టివ్ గా లేదని, మున్సిపల్ ఎన్నికల గ్రౌండ్ లో బిఆర్ఎస్ నేతలు ఎవరూ లేరని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ ఇలాగే ఉంటే.. అధికారపార్టీ లడ్డూలా తన్నుకుపోతుందని, బిసి రిజర్వేషన్లపై బిఆర్ఎస్ తన విధానాన్ని స్పష్టంగా చెప్పలేదని కవిత అన్నారు.

## 30 వారాల వరకు గర్భస్రావం చేయవచ్చు

జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 :



గర్భస్రావానికి సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. పుట్టబోయే బిడ్డ హక్కు కంటే తల్లి పునరుత్పత్తి స్వేచ్ఛకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేసింది. ఇష్టానికి విరుద్ధంగా గర్భాన్ని కొనసాగించాలని ఏ మహిళను బలవంతం చేయలేమని తేల్చిచెప్పింది. ఈ మేరకు 30 వారాల గర్భంతో ఉన్న 18 ఏళ్ల యువతికి గర్భస్రావం చేయించుకునేందుకు అనుమతి ఇచ్చింది. వివరాల్లోకి వెళితే... 17 ఏళ్ల వయసులో ఓ యువతి తన స్నేహితుడితో సంబంధం కారణంగా గర్భం దాల్చింది. ప్రస్తుతం ఆమె వయసు 18 ఏళ్లు కాగా, గర్భం 30 వారాలకు చేరుకుంది. గర్భస్రావం కోసం ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం అనుమతి నిరాకరించింది. బిడ్డను ప్రసవించి, దత్తతకు ఇచ్చేయాలని సూచించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ యువతి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ దశలో బిడ్డను కనడం వల్ల యువతి మానసికంగా, శారీరకంగా తీవ్ర వేదనకు గురవుతుందని అభిప్రాయపడింది. సామాజిక కారణాల వల్ల ఆమె తీవ్ర అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న వాదనను పరిగణనలోకి తీసుకుంది. గర్భస్రావం వల్ల యువతి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని మెడికల్ బోర్డు నివేదిక ఇచ్చిన విషయాన్ని కూడా ధర్మాసనం ప్రస్తావించింది. పుట్టబోయే బిడ్డ ప్రయోజనాలా? లేక జన్మనిచ్చే తల్లి ప్రయోజనాలా?.. ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలి? తల్లి ఇష్టానికి వ్యతిరేకంగా గర్భం దాల్చమని కోర్టు బలవంతం చేయలేదు" అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. చట్టపరమైన మార్గాలు మూసుకుపోతే, మహిళలు అక్రమ మార్గాల్లో గర్భస్రావాలు చేయించుకుని ప్రాణాల మీదకు తెచ్చుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. బాంబే హైకోర్టు తీర్పును పక్కనపెడుతూ, యువతి గర్భస్రావానికి ధర్మాసనం అనుమతి ఇచ్చింది. భారత చట్టాల ప్రకారం 24 వారాల తర్వాత గర్భస్రావానికి కేవలం కోర్టు అనుమతి మాత్రమే ఏకైక మార్గం. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా



- సీపీఐ సహకారంతో ఆరు మున్సిపాలిటీల్లో గెలుపు ఖాయం
- యాదగిరిగుట్టలో 200 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం : బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, పిభ్రవరి 06 :**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండాగా మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ మద్దతుతో కాంగ్రెస్ పోటీ చేస్తుందని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఎమ్మెల్సీ నెలికంటీ సత్యం,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో పట్టం కడతారని, సీపీఐ పొత్తుతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలను గెలుచుకుంటామని తెలిపారు. ధనిక రాష్ట్రం పేరుతో గత పాలకులు బడుగు,బలహీన, పేద ప్రజలకు చేసిందేమీ లేదని ,నిర్మాణాల పేరుతో కమీషన్లు తీసుకొని ప్రజల సొమ్మును కొల్లగొట్టారని విమర్శించారు.

యాదగిరిగుట్టలో 200, ఆలేరులో 180 ఇందిరమ్మ ఇళ్లు అదనంగా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజాప్రభుత్వంలో ఉచిత కరెంటు, ఉచిత బస్సు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, మహిళా అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలుతో పాటు తదితర పథకాలతో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థుల విజయం ఖాయమని,బీఆర్ఎస్,బీజేపీ తెరవెనుక కలిసి కుట్రలు చేస్తున్నాయని,వాటిని ప్రజలు తిప్పికొడతారని అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్ కు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ప్రశంస యాదగిరిగుట్ట మున్సిపల్ కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ తన రాజకీయ చాణక్య పటిమను ప్రదర్శించి పదో వార్డు కౌన్సిలర్ గా... ఏకగ్రీవంగా గెలిచారంటూ మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు వారిపై ప్రశంసల జల్లు కురిపించారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులుతో పాల్గొన్న మీడియా సమావేశంలో మోత్కుపల్లి నర్సింహులు ఈ వ్యాఖ్యలు చేశారు. పనిచేస్తేనే పదవులు వస్తాయని మంచి పనులు చేస్తే ప్రజలు ఆదరిస్తారని ఆయన అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

దయనీయ స్థితిలోయాదగిరిగుట్ట దుకాణదారులు ఫ్లై ఓవర్ నిర్మాణం,రోడ్డు విస్తరణ వంటి టిఆర్ఎస్ తప్పుడు చర్యల వల్ల యాదగిరిగుట్ట ప్రజలు ఉపాధి, వ్యాపారాలు సన్నగిల్లి దయనీయ స్థితిలో ఉన్నారని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. బాధలతో ఉన్న దుకాణదారులను ఓదార్చాలని ఆయన ఆలేరు ఎమ్మెల్యేకు సూచించారు. ఆరుమార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆలేరు ప్రజలకు రుణపడి ఉన్నానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐన్యాల చైతన్యరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్యనారాయణ గౌడ్,సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, కాంగ్రెస్, సిపిఐ నేతలు గుండ్లపల్లి భరత్‌గౌడ్, బొలగాని సత్యనారాయణ, చీర శ్రీశైలం, సుధాహేమేందర్, బిక్షపతి, కానుగు బాలరాజు, కళ్లెం కృష్ణ,కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ,పెరబోయిన మహేందర్, చిగుళ్ల లింగం, కలేపల్లి మహేందర్, గాదెగాని మాణిక్యం, బబ్బూరి శ్రీధర్, పెరబోయిన పెంటయ్య, పెరబోయిన బంగారి, స్వప్నజగన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఐలన్నకు అండగా ఉంటే.. దండిగా అభివృద్ధి

- తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి సీతక్క

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 06:**

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి సీతక్క ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాత్రి గుండ్లపల్లి ఎన్నికల ప్రచార సభలోనూ.. ఆ తర్వాత మీడియా సమావేశంలోనూ ఆమె మాట్లాడారు. యాదగిరిగుట్ట మున్సిపల్ 7వ వార్డు అభ్యర్థి పెలిమెల్లి లావణ్యశ్రీధర్ గౌడ్, 8వ వార్డు అభ్యర్థి ముఖ్యర్ల వెంకటేష్ యాదవ్, 11వ వార్డు అభ్యర్థి ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ తో పాటు మిగతా వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు. ఐలన్నకు అండగా ఉండండి.. యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. బిఆర్ఎస్ కు ఓటమి భయం: ఓటమి భయంతో బీఆర్ఎస్ నాయకులు సీఎంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి ముఖ్యమంత్రి పట్టా పొందితే జీర్ణించుకోలేక పోయారని... సమ్మక్క సారక్క జాతర విజయవంతం అయితే ఓర్వలేక పోయారని మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు.

**కాంగ్రెస్ కంచుకోట :** కాంగ్రెస్ కంచుకోట ఉమ్మడి నల్లగొండ జిల్లా అని మంత్రి సీతక్క అన్నారు. అధికారంలోకి రావాలని కలలుగంటున్న బీఆర్ఎస్ నేతలు అబద్ధాలకు నిలువుటద్దంగా మారారని మంత్రి సీతక్క అన్నారు. ప్రచార రథంపై ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు.. ఇప్పటికే పదో వార్డు కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా గెలిచిన చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్, కాంగ్రెస్,సిపిఐ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో కారు.. ప్రచార హోరు..!

- సుడిగాలి ప్రచారంతో జోరు పెంచిన బీఆర్ఎస్ పార్టీ నేతలు

**జయభేరి, యాదగిరిగుట్ట :**



యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు ప్రజల గొంతుకై ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తారు. మీ బిడ్డలుగా ఆశీర్వదించండి. ప్రజల గొంతుకై ప్రశ్నిస్తారు.. ప్రతి వార్డును అభివృద్ధి పరుస్తారు.. అంటూ బిఆర్ఎస్ పార్టీ నేతలు వార్డుల వారీగా పర్యటిస్తూ భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధి కేసీఆర్ పాలనలోనే కొనసాగిందని.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యాదగిరిగుట్టను నిర్లక్ష్యం చేసిందని బాగా ఆలోచించండి. బిఆర్ఎస్ కు ఓటు వేయాల్సిందిగా వారు చేపట్టిన ప్రచారం ఆకట్టుకుంది.

**స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి...**

గురువారం మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లోని 2, 3, 4, 5వ వార్డు పాటు 11వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డుల వారీగా తిష్ట వేసిన సమస్యలపై ప్రధానంగా ఆమె దృష్టి కేంద్రీకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రరెడ్డి తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పేకాట సావరం పై దాడి, ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 06 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులోని ఖాళీ స్థలంలో పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తగ్గియోద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామ శివారులో గల పేకాట స్థావరం పై దాడి చేసి ముగ్గురు నిందితులు పెంజెర్ల రాజేందర్, దేవరి వేణు రాజ్, కోరంపల్లి సతీష్ లను అదుపులోకి అదుపులోకి తీసుకున్నట్లు, మరి కొంతమంది వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 2,07,000 రూపాయల నగదు, మూడు కార్లు, రెండు సెట్ల పేకా ముక్కలు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. వాసాలమర్రి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట ఆర్గనైజ్ చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పేకాట సావరం పై దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు ఎవరైనా పేకాట ఆడిన ఆర్గనైజ్ చేసిన చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముఖ్యర్ల మల్లేష్ గెలుపు.. అభివృద్ధికి మలుపు

- 11వవార్డులో ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ నేతలు ప్రచారం



**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 05 :**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ ను గెలిపించాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ నేతలు చేపట్టిన ప్రతి ఇంటింటి ప్రచారం ప్రజలను ఆకట్టుకుంది. 11వ వార్డులో భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వార్డు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు బలమైన నాయకుడు మల్లేష్ యాదవ్ అని..భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్. ముదుంబై గిరిధర్,నువ్వుల రమేష్,బెజుగం శివకుమార్, పులుగం చక్రపాణి, సత్య ప్రకాష్, సలామ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆశీర్వదించాల్సిందిగా కోరిన ముఖ్యర్ల మల్లేష్ యాదవ్**

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంపూర్ణ సహకారంతో 11వ వార్డును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని...ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ తన హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు.

# బబ్బూరి శ్రీధర్ గెలుపునకు కదిలిన కాంగ్రెస్.. సిపిఐ దండు


- మోత్కుపల్లి నరసింహులు, బీర్ల ఐలయ్య, నెల్లికంటి సత్యం ప్రతి ఇంటింటి ప్రచారం

**జయభేరి, యాదగిరిగుట్ట :**



యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి బబ్బూరి శ్రీధర్ గెలుపును కాంక్షిస్తూ 12వ వార్డులో కాంగ్రెస్,సిపిఐ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను... కంకి కొడవలి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని,ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తున్నటువంటి ఘనత ప్రజాపాలనకు ఉందని, గత పాలకులు ప్రజలను పట్టించుకోకుండా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందారని విమర్శించారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో జరుగుతున్నటువంటి ఎన్నికలలో అన్ని వార్డులలో సిపిఐ,కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటింటి ప్రచారంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్యనారాయణ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, చిగుళ్ల లింగం, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మూటకొండూరు మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, పట్టణ కార్యదర్శి 12వవార్డ్ అభ్యర్థి బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య,సహాయ కార్యదర్శి పేరబోయిన బంగారి,పట్టణ కార్యవర్గ సభ్యులు కోకల రవీందర్,మల్లిగూడెం సర్పంచ్ స్వప్నజగన్, కాంగ్రెస్, సిపిఐ నేతలు సుధాహేమెందర్, తుమ్మల నాగరాజు, గుండు వెంకటేష్, మద్దూరు భాగ్యమ్మ, బాలకిషన్, గోపగాని రాజు, మాటూరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం




**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 06 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోరల్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డెంటల్ డాక్టర్ అంబటి సునీత కరుణాసాగర్ విద్యార్థులను పరిశీలించి దంత సమస్యలపై అవగాహన కల్పించారు. ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాస చారి, సుజాత, హరిత, లక్ష్మీ, మాధురి, బిక్షమయ్య అంబాజీ భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డుల అభివృద్దే.. బీఆర్ఎస్ అభ్యర్థుల ధ్యేయం

- పాపట్ల నరహరి, కోల కావేరి వెంకటేష్ గౌడ్ ను గెలిపించాలని బిఆర్ఎస్ నేతలు విజ్ఞప్తి



**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 05 :**

శ్రీలక్ష్మీనర సింహస్వామి వారి ఆలయం పాటు...శ్రీ స్వామి వారు కొలువైన పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ సారథ్యంలోని టిఆర్ఎస్ పాలనకే దక్కుతుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకునే సమర్థులైన బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**బలమైన నాయకులు.. పాపట్ల నరహరి, కోల కావేరి- వెంకటేష్ గౌడ్**

గురువారం యాదగిరిగుట్ట మున్సిపల్ ఎలక్షన్స్ ప్రచారంలో బాగంగా 2,3వ వార్డుల అభ్యర్థులు పాపట్ల నరహరి, కోల కావేరి వెంకటేష్ గౌడ్ కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డితోపాటు క్యామ మల్లేష్, కల్లూరు రామచంద్రారెడ్డి, కర్రె వెంకటయ్య తదితరులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ బిఆర్ఎస్ అభ్యర్థులు సమర్థులైన నాయకత్వ లక్షణాలు కలిగిన వారిని 2, 3వ వార్డులకు... వార్డుల ప్రజలకు న్యాయం చేకూర్చగల సత్తా ఉన్న నాయకులని టిఆర్ఎస్ నేతలు తమ తమ ప్రచార ప్రసంగాలలో నొక్కి చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రచార జోరు

- పరకాలలో ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి.. చల్లా ధర్మారెడ్డి

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 06:**



పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, అభివృద్ధి లోపాలపై ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 2, 12, 13 వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ 9 వ వార్డులో బిజెపి పార్టీ బలపరిచిన పులిపాటి దివ్య ఉదయ్ కౌన్సిలర్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించినారు. బిజెపి ఇంటింటి ప్రచారానికి వార్డు ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ తప్పకుండా భారీ మెజార్టీతో కమలం పువ్వు గుర్తు కు ఓటు వేస్తాం భారీ మెజార్టీతో గెలిపిస్తాము అని వార్డు ప్రజలు పులిపాటి దివ్య ఉదయ్ ల కు గెలిపిస్తామని వార్డు ప్రజలు హామీ ఇచ్చినారు.




## ఆటో కార్మికుల సమ్మెను జయప్రదం చెయ్యండి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి పిలుపు

జయభేరి, పరవాడ:

పరవాడ మండల కేంద్రమైన పరవాడలో శుక్రవారం ఫిబ్రవరి 12 ఆటో కార్మికుల సమ్మె బంద్ జయప్రదం చేయాలని ప్రచారం చేసారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికులకు హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12న ఆటో కార్మికులు సమ్మె, బంద్ నిర్వహిస్తున్నట్లు గని శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోటార్ వెహికల్ చట్టాన్ని సవరించడానికి గని శెట్టి తీవ్రంగా వ్యతిరేకించారు. పెంచిన చలానాల చార్జీలు తగ్గించాలని ఇన్సూరెన్స్ టోల్గేట్ ఫిట్మెంట్ సర్టిఫికెట్లు ఫీజులు వెంటనే తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు వేధించే ప్రభుత్వ విధానాలు మారాలన్నారు. అప్పులు చేసి ఫైనాన్సర్ దగ్గర నుండి తీసుకున్న అప్పులు చెల్లించలేక ఆటో కార్మికుల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు చలనాలు పెనాల్టీలు జరమాణాలు పేరుతో కార్మికులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 12న జరిగే సమ్మె జయప్రదం చేయాలని కార్మికులకు గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పెంటి బోయిన అప్పలరాజు, బలిరెడ్డి రమేష్, పాలికి రాంబాబు, బి నర్సింగరావు, వి పరదేశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాల వాడకంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



జయభేరి, పరవాడ:

పరవాడ గ్రామంలో సర్వజ్ఞ పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వాడకంపై (డ్రగ్స్) వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లు అలవరుచుకోవాలని, చదువుపై దృష్టిసారించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పాంప్లెట్లు పంపిణీ చేసి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. సుగుణ, అడ్మిన్ పి. రాధతో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణాభివృద్ధికి కాంగ్రెస్ కు ఓటు వేయండి

- తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశం పేట మండల మాజీ జడ్పీటీసీ



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :

షాద్ నగర్ మున్సిపల్ వార్డులో కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు అభ్యర్థి బచ్చల నరేష్, 18వ వార్డు అభ్యర్థి జమాల్‌పూర్ సంతోషి భాయీ గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత, మాజీ సర్పంచ్ శివయ్య, మరియు కాలనీవాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాలనీ మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## ఎస్జిటి పోస్టుల రద్దు తగదు

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 06 :

రాష్ట్ర విద్యాశాఖ ఎస్జీటీ పోస్టుల రద్దు చేయడం తగదని పిఆర్టియు తుర్కపల్లి మండల అధ్యక్షుడు బాశెట్టి విష్ణు, ప్రధాన కార్యదర్శి సంకేపల్లి సంపత్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ అధికారులు 2325 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను ప్రభుత్వానికి సిలిండర్ చేసి 2064 నూతన పోస్టులను ఉన్నత పాఠశాలకు మంజూరు చేయించే ప్రయత్నం చేయడం, ప్రాథమిక విద్యావ్యవస్థలో పెను మార్పులు కలిగిస్తుందని, దీనివలన గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్నటువంటి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఇంకా కొన్ని ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు లేవని, వాటిని తక్షణమే నూతన పోస్టులు మంజూరు చేయడం ద్వారా నింపాలని కోరారు. పాఠశాలల హేతుబద్ధీకరణ చేయవలసి వస్తే తప్పనిసరిగా ఒకే గ్రామంలో ఒకటికంటే ఎక్కువ ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలను, మూడు కిలోమీటర్ల పరిధిలోపు ఉన్న ఉన్నత పాఠశాలలను మెర్జ్ చేసి పిఎస్ లలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున పిఎస్ హెచ్ఎం ఉండే విధంగా చూడాలని, హైస్కూల్లో ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ ఉండే విధంగా చూడాలని అన్నారు. రెండు మాధ్యమాల్లో బోధన కొనసాగిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి సబ్జెక్టుకు రెండు పోస్టులు తప్పనిసరిగా ఉండాలన్నారు. సమీపంలో ఉన్న పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులకు మార్కెట్ రేటు ప్రకారము చార్జీలు ఇవ్వాలని రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు అన్నారు. విద్యావ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించి ఇటు పాఠశాలల అటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి విద్యావ్యవస్థ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేటట్లు చేయాలని కోరారు.

# షాద్ నగర్ లో కాషాయపు జెండా ఎగరవేద్దాం

- కమలానికి పట్టం కట్టండి
- రాజస్థాన్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రియాంక బాలన్
- షాద్ నగర్ 7వ వార్డు బిజెపి అభ్యర్థి చెవుల బాస్కర్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం
- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల కో కన్వీనర్, రాజస్థాన్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రియాంక బాలన్



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :

షాద్ నగర్ గడ్డపై కాషాయపు జెండా ఎగరవేద్దాం. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 7వ వార్డు బిజెపి అభ్యర్థి చెవుల బాస్కర్ కు మద్దతుగా రాజస్థాన్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల కోకన్వీనర్ ప్రియాంక బాలన్ గారు ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిజెపి కి ఓటు వేసి చెవుల బాస్కర్ ను గెలిపించాలని 7వ వార్డు ఓటర్లను కోరడం జరిగింది. ప్రియాంక బాలన్ మాట్లాడుతూ.. అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం అని అన్నారు. గతంలో వివిధ పార్టీల వారికి అవకాశం ఇచ్చారు ఒక్కసారి బిజెపి కి అవకాశం ఇచ్చి అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను కోరడం జరిగింది.మున్సిపాలిటీలకు వచ్చే నిధులు వంద శాతం కేంద్రం నిదులే కాబట్టి ఇక్కడ బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ అయినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సున్నా అని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాలను ఓటర్లకు వివరిస్తూ నరేంద్ర మోదీ గారి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి కమలం పువ్వు పై ఓటు వేసి బాస్కర్ ను భారీ మెజారిటీతో గెలిపించి 7 వ వార్డును అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి అభ్యర్థి బాస్కర్ బిజెపి రాష్ట్రనాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య దేపల్లి అశోక్ గౌడ్, అండాపురం నర్సింహా గౌడ్, అప్పోజు విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్ అప్ప,మల్చలం మురళి, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, సర్పంచ్ బోయ అశోక్, అత్తాపురం మహేందర్ రెడ్డి, ఎదిర రాజు, రంగన్న గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, రమణ, అనిల్ కుమార్ గౌడ్, కుడుముల బాల్ రాజ్, పడకంటి శ్రీశైలం, నర్సింహా, దినేష్ రెడ్డి, ఉదయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సిబ్బందికి శిక్షణ

- మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి - కమిషనర్ చంద్రశేఖర్

జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 6 :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా మజీద్ పూర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పీ ఓ మరియు ఎ పీ ఓ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం అందరూ నడుచుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ, ఎ ఆర్ ఓ లు, ఎన్నికల సిబ్బంది, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

- లాల్ గడి మలక్ పేట్ లో ఎమ్మెల్యే మల్లారెడ్డి వాహనంపై గుడ్లు, రాళ్ల దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ నేతలు
- మైక్ వివాదంపై చెలరేగిన ఘర్షణ
- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు
- కాంగ్రెస్ నేతలు గుండాళ్ల వ్యవహరిస్తున్నారని మల్లారెడ్డి ఆరోపణ



జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 6 :

మున్సిపల్ ఎన్నికల ప్రచార వేళ ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఇక అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్‌గడి మలక్‌పేట్‌లో ఎన్నికల ప్రచారం వేళ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అభ్యర్థులతో సమావేశం నిర్వహిస్తున్న సమయంలో మైక్ వివాదం ఘర్షణకు దారి తీసింది. లాల్ గడి మలక్‌పేట్ లోని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ అభ్యర్థులతో చర్చలు సాగుతుండగా, ప్రచార రథంలో వచ్చిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సౌండ్ సిస్టమ్‌తో పార్టీ పాటలు ప్లే చేయడం ద్వారా సమావేశాన్ని భంగం కలిగించే ప్రయత్నం చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సౌండ్ తగ్గించాలని బీఆర్ఎస్ నేతలు కోరినప్పటికీ, వారు వినిపించుకోకపోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే ఈ వాగ్వాదం ముదిరి ఘర్షణకు దారి తీసింది . ఈ క్రమంలో 6వ వార్డ్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఢిల్లీ పరమేష్, మల్కాజిగిరి సీనియర్ నాయకులు శివకుమార్ గౌడ్, సంపత్ కుమార్ యాదవ్‌లపై వజ్రేశ్ యాదవ్ మరియు అతని అనుచరులు దాడికి పాల్పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు అలియాబాద్ ఎన్నికల ఇంచార్జ్ నక్క ప్రభాకర్ గౌడ్ , సుధీర్ రెడ్డి, నర్సింలు యాదవ్, కార్యకర్తలతో కలిసి శ్రీనివాస్ రెడ్డి ఇంటి గేటు ముందు గంటపాటు కూర్చొని ధర్నా నిర్వహించారు. మరోమారు సుధీర్ రెడ్డి డిజె సౌండ్ బాక్స్ తీసుకువచ్చి ఇంటిముందే మైక్ పట్టుకొని మల్లారెడ్డి పై మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పై విచక్షణారహితంగా దుర్భాషలాడాడని బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే పరిస్థితి ఉద్రిక్తంగా మారి మాజీ మంత్రి మల్లారెడ్డి వాహనంపై కాంగ్రెస్ నేతలు గుడ్లు, రాళ్ల దాడికి పాల్పడడంతో కార్ అద్దం పగులగొట్టినట్లు బిఆర్ ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు . ఈ ఘటనలో ఢిల్లీ పరమేష్ తలకు గాయాలయ్యాయని, మరికొందరికి స్వల్ప గాయాలు అయినట్లు తెలిసింది. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దౌర్జన్యానికి పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగించిందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటనతో లాల్‌గడి మలక్‌పేట్ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలను రప్పించి ఇంటి ముందు ధర్నాకు దిగడం, డీజే ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేయడం స్థానికులను కలవరపరిచింది. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.

ఇదిలాఉండగా, బాధితులు జినోమి వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్‌పై ఢిల్లీ పరమేష్ ఫిర్యాదు చేస్తూ, మైక్ సౌండ్ తగ్గించాలని కోరినందుకు తనపై దాడి చేసి దుర్భాషలాడినట్లు" పేర్కొన్నారు. ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు ఏసీపీ సిహెచ్ శంకర్ రెడ్డి, జినోమి వాలి సీఐ గురవయ్య మాట్లాడుతూ ఘటనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రచారం చేస్తున్న తమ నాయకులపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడటం దురదృష్టకరమని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతకు ఈ ఘటన మరింత ఊతమిచ్చినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఎంపీ ఈటల ఎన్నికల ప్రచారం

- కాంగ్రెస్, బిఆర్ ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపణ
- మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యం - ఎంపీ ఈటల రాజేందర్



జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 6 :

కాంగ్రెస్, బిఆర్ ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో మనవారు ఎవరు, బయటివారు ఎవరు అని చూసి ఓటువేయలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. అనంతరం బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ఎంపీ ఈటల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో ప్రజల అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని, ఆ సమస్యలు చెప్పుకునేందుకు మీ పక్కనే ఉన్న నన్ను గుర్తించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ఆ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత సంవత్సరం నుండి ఈ ప్రాంతంలో తిరుగుతూ పేదల కోసం పోరాటం చేస్తున్నా, ఈ ప్రభుత్వం కబ్జాకోరులకి, రౌడీల పక్షాన నిలబడుతుందన్నారు. ఒక్క బీజేపీ పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ది నరం లేని నాలుక అని, అడ్డగోలుగా హామీలు ఇచ్చి మర్చిపోయారన్నారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సైతం ప్రజా సమస్యలు పట్టించుకోకుండా మళ్లీ ప్రజల్లో తిరుగుతూ ఓట్లు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . మీకు పని చేయగలిగే సత్తా నరేంద్ర మోదీ అండతో మాకు మాత్రమే ఉందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ఇంచార్జి సామ రంగారెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, అసెంబ్లీ ఇంచార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, నేరెడ్ మేట్ కార్పొరేటర్ ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ పార్టీని ఆశీర్వదించండి

- కారు గుర్తుకు ఓటెయ్యండి
- 2వ వార్డు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- 17 వ వార్డు అభ్యర్థి గౌసియా బేగం (సలీం)ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- ఓటర్ల నుంచి అపూర్వ స్పందన రావడంతో సంతోషం వ్యక్తం చేసిన అంజయ్య యాదవ్



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :

గత బీఆర్ఎస్ పాలనలో షాద్ నగర్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, మేము చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనిపిస్తుందని, మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థులను మంచి మనస్సుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటీలోని 17 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గౌసియా బేగం (సలీం ) కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. వేసవికాలం వచ్చిందంటే మంచినీళ్ల కోసం అల్లాడిన ప్రజలకు ఇంటింటికి మంచినీళ్లనిచ్చి, మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని, కాలనీలలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను పూరిస్థాయిలో పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేశామని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపిస్తూ పని చేసే నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందని, చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 17 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గౌసియా బేగం ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

- షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో హస్తం ఘనవిజయం సాధిస్తుంది..
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :**

ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ అన్ని సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో హస్తం పార్టీకి పట్టం కట్టి ఘన విజయం సాధించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అదేవిధంగా ప్రజలందరూ కూడా అభివృద్ధికి అండగా ఉన్న ప్రజాపాలన ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులను అమలు చేశాం అదే అభివృద్ధి మున్సిపాలిటీ ఎన్నికలలో విజయం అందిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 75 నుంచి 80% సీట్లు కాంగ్రెస్ అందుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామన్నారు. మహిళా సాధికారికత పేరిట రుణాలు, విద్యా, వైద్య రంగాల్లో పెను మార్పులు, ఉచిత బస్సు, గృహలక్ష్మి పథకాలు. పాలమూరు లాంటి వెనుకబడిన జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలలు, త్రిబుల్ ఐటీ కళాశాల, ఏకీకృత పాఠశాలల నిర్మాణాలు, రేషన్ కార్డులు, ఉద్యోగాల నియామకాలు ఇలా అన్ని రంగాలలోనూ తమ ప్రభుత్వం సత్తా చాటిందన్నారు. అందుకే ఎక్కడ చూసినా కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం కనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో ఏ వార్డుకు వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, వారి సమస్యలు, కష్టాలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు. వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రాకుండా జిల్లా కేంద్రాల్లోనే వైద్యం అందుబాటులో ఉండేలా ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల సేవ లు అందుబాటులో ఉంటాయన్నారు. వైద్యానికి సంబంధించి సౌత్ సెంట్రల్ గా పాలమూరు జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎవరికి వైద్యం అవసరమైన మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. అదేవిధంగా కల్ల పరీక్షలకు సంబంధించి ప్రత్యేక కేంద్రం, 80 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమా కేర్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా మండలాల వారిగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎనిమిదో నిమిషంలో అంబులెన్సులు అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతీయ రహదారులపై ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు ఏర్పాటు చేసేలా శివారు ప్రాంతాలలో 200 పడకలతో ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ తరహాలోనే 32 డిపార్ట్మెంట్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 90% చికిత్సలు ఈ ఆసుపత్రిలోనే జరుగుతాయని ఆయన వెల్లడించారు. గ్రామీణ వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి డయాబెటిక్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వైద్యానికి ఎటువంటి కొరత లేకుండా వైద్య రంగాన్ని అన్ని నిజాలుగా అభివృద్ధి చేస్తున్నామని ప్రజా పాలనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ జోరు

- ఇంటింటి ప్రచారం లో చురుగ్గా పాల్గొంటున్న పార్టీ శ్రేణులు
- 8వ వార్డులో ప్రచారం నిర్వహించిన బిఆర్ ఎస్ అభ్యర్థి బండి లక్ష్మీ రాంరెడ్డి

**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 6 :**

పుర పోరులో భాగంగా పలు పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అలియాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా జె.కె. సాయి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బండి లక్ష్మరాం రెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరిగి ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ తమను గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పడకేసిందనీ ఆరోపించారు. వార్డులో అభివృద్ధి పనులు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు తోడ్పాటు అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పీటీసీ అనిత లాలయ్య, జీకే శ్రీను, శంకర్ రావు, రాజేష్, నవీన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో జరిగిన ఘర్షణపై బిజెపి సమావేశం

- కాంగ్రెస్, బిఆర్ ఎస్ నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బిజెపి నేతల ఆరోపణ
- గ్రామాల్లో అలజడులు సృష్టించవద్దన్న బీజేపీ నాయకులు-మామిండ్ల అశోక్



**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 6 :**

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల వైఖరితో గ్రామాల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని బిజెపి సీనియర్ నాయకులు మామిండ్ల అశోక్ ఆరోపించారు . శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల ఘర్షణ పై బిజెపి నాయకులు లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో పలువురు బిజెపి నాయకులు మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలను కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పోకడలకు పోయి భయాందోళనలకు గురయ్యేలా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకునేది పోయి దాడులకు పాల్పడుతూ గగ్రామాల్లో అలజడి సృష్టిస్తున్నారని ఆరోపించారు. అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ లో అన్ని వార్డులు బిజెపి గెలుచుకుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలను రాజకీయాల లబ్ధి కోసం పాడు చెయ్యొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మమిండ్ల శ్రీనివాస్, కైరా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నాగులపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో బన్సీలాల్

- అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించిన ఎంపీడీవో

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :**



రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో ఎంపీడీవో బన్సీలాల్ గురువారం గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ, డ్వాక్రా మహిళా భవన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బన్సీలాల్ మాట్లాడుతూ.. నాగులపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం , క్రీడా ప్రాంగణం, నర్సరీ, డ్వాక్రా మహిళ భవన పనులను మరింత వేగవంతం చేయడానికి నూతన పాలకమండలి నాయకులు మరింత కృషి చేయాలని అన్నారు. గ్రామ పరిధిలోని ప్లాస్టిక్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్స్ నిషేధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పలు గ్రామాల్లో తాను సందర్శించినా ఇంత వేగంగా నాగులపల్లి గ్రామంలో మాత్రం పల్లె ప్రకృతి వనం పచ్చని వనంలా తీర్చిదిద్దారని నాగులపల్లి గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డిని ఎంపీడీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరి శంకర్,నాగులపల్లి గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు గోదల భౌరయ్య, కారోబార్ నరసింహ, గ్రామ యువకులు ఆవుల నర్సింహారెడ్డి, గ్రామ సిబ్బంది వేముల కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బొడ్రాయి వేడుకలు

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**జయభేరి, మేడ్చల్ :**

ప్రతి సంవత్సరం మేడ్చల్ లో నిర్వహించే బొడ్రాయి పండుగను అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. నేటి నుంచి ఈ నెల 8 వరకు బొడ్రాయి పర్వదినాన్ని మేడ్చల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఈరోజు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఉదయం 9:30కు బొడ్రాయి అభిషేకము, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఈనెల 7న ఉదయం ఘటం, అమ్మవారి ఎదుర్కోలు, లింగమయ్య బోనం సమర్పించడం జరుగుతుందని మేడ్చల్ బొడ్రాయి పండుగ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. అదే రోజు పోచమ్మకు బోనం, ఓడీసీలు తీయడం జరుగుతుందని తెలిపారు. 8న ఉదయం ఘటం, అమ్మవారి ఎదుర్కోలు, లింగమయ్య బోనం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. పూజ తర్వాత గావు రంగం సిద్ధం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

**అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన**

బొడ్రాయి పండుగ సందర్భంగా మొదటిరోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో దాదాపు 800 మంది పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మణికంఠ గౌడ్ ను పలువురు అభినందించారు.

## తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్

- రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో నిందితునుపై 30 కేసులు
- 5 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు
- దొంగని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన షాద్ నగర్ పోలీసులు
- షాద్ నగర్ ఫ్యూచర్ సిటీ డిసిపి శిరీష , ఏసిపి లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు దర్యాప్తు




**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :**

తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్ చేసుకొని భారీగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను షాద్ నగర్ పోలీసులు గురువారం అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.ఇంటి ముందు పార్కు చేసి ఉన్న బైకులను ఎత్తుకెళ్తున్న దొంగను షాద్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేయగా ఇదివరకే రంగారెడ్డి జిల్లా, మహబూబ్నగర్ లో దొంగపై మొత్తం 30 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఓ ఇంటి ముందు నిలిపి ఉన్న బైకు కనబడకపోవడంతో రాఘవేందర్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా బైకు దొంగతనం చేసిన శివలింగం అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

దొంగను విచారించగా తాను దొంగతనం చేసిన ఐదు బైకుల గురించి వెల్లడించాడు. నిందితుడి వద్ద నుండి 5 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. షాద్ నగర్, సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు విచారణ అధికారి జి. శివారెడ్డి ,క్రైమ్ టీం, రవీందర్ ,మోహన్, కర్ణాకర్ ,జాకీర్ ,రాజు, సంతోష్ కేసును విచారించడంలో కీలక పాత్ర పోషించినారు. వారికి తగిన రివార్డులను పై అధికారుల ద్వారా ఇప్పించండి జరుగుతుందని ఉన్నత అధికారులు తెలిపారు.

## పరకాల గడ్డ పై గులాబీ జెండా ఎగురడమే లక్షం

- చల్లా ధర్మారెడ్డి
- కాంగ్రెస్ మాయ మాటలను నమ్మొద్దు
- హామీలు నెరవేర్చని నేతలను తరిమికొట్టాలి.
- కారు జోరుతో చేతిలో మొదలైన వణుకు

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 06:**

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తే, తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. పరకాల పట్టణ పరిధిలోని 1, 2, 13 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం చల్లా ధర్మారెడ్డి, మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్, రాష్ట్ర మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. "పరకాల అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోనే జరిగింది. మున్సిపాలిటీ హోదా, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అన్నీ బిఆర్ఎస్ పాలనలోనే వచ్చాయి. కాంగ్రెస్ పాలనలో మాత్రం ప్రజలకు మోసమే మిగిలింది" అని విమర్శించారు. పరకాల భవిష్యత్తు బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఈ ఎన్నికల్లో గులాబీ జెండాను గెలిపించి పరకాల గడ్డపై మరోసారి బిఆర్ఎస్ సత్తా చాటాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు, వార్డు అభ్యర్థులు, మహిళా నాయకులు, యువజన విభాగం నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 06:**



శుక్రవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 1,2,10,11,13 వార్డులలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని పరకాల పట్టణ అభివృద్ధికి తోడ్పడుదాం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్ బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకుంటే, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, మరిన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి సంక్షేమం పేరుతో దోచుకున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర సంక్షేమ పథకాల అందిస్తున్నామని తెలిపారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 3వార్డు విస్తృత ప్రచారం

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 3వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అంకితభావంతో అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. మూడవ వార్డుకు సంబంధించి సిసి రోడ్ల నిర్మాణం, కాలువల నిర్మాణం జరిగిందని వివరించారు. ఎన్నికల అనంతరం అందుబాటులో ఉన్న నిధులతో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మరియు 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు 3వ వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

## బిజెపి మున్సిపల్ ఎన్నికల ప్రచారం

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్ నగర్ రోడ్డు షోలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, జోరుగా ఉషారుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలు ఎంతో కీలకమైన అని రాబోయే ప్రభుత్వాన్ని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఏమీ లేదు.తెలంగాణ త్యాగాలు చేసి ప్రాణాలు కోల్పోయి తెచ్చుకున్న తర్వాత అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎంతోమంది ఆశించారు కానీ ఆశించిన విధంగా ఎక్కడ అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు ఉండి తన సొంత వాళ్లకు ఏ పదవులు ఇవ్వాలో ఆలోచించాడు కానీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు రాష్ట్ర అభివృద్ధి గురించి మరిచి ప్రజలు తన బానిసల్లాగా ఉండాలని కోరారు. అవినీతి విషయంలో వీరిని మించిన వారే లేరని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలలో కుటుంబ పాలన దుర్మార్గ, అహంకారపు మాటలు విన్న ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి చర్మగీతం పాడారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

- అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- సిడి తండాలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో రేషన్ షాప్ ప్రారంభం
- హాజరైన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్



**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :**

కాంగ్రెస్ అంటేనే ప్రజల ప్రభుత్వం అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం నందిగామ మండలంలోని చాకలి దానిగుట్ట తాండ లో సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మంజుల తులసి రామ్ నాయక్ హాజరై (చౌకధర) రేషన్ షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన రేషన్ దుకాణాన్ని అందుబాటులో ఉన్న వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ,మాజీ సర్పంచ్ రాజు నాయక్, మాజీ ఎంపిటిసి కుమారస్వామి గౌడ్,ఉప సర్పంచ్ మూడవత్ రవీందర్ నాయక్,నందిగామ మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్,వార్డ్ సభ్యులు జెటావత్ రాజేష్ నాయక్,జెటావత్ మాధవి లక్ష్మణ్,బుజ్జి శంకర్ నాయక్, మూడవత్ శాంతి శ్రీను నాయక్, మేగావత్ నాగేష్,పత్తి శీను నాయక్,నాయకులు కిషన్ నాయక్,ఆకుల జ్ఞానేశ్వర్, విజయ్ నాయక్,రూప్ సింగ్ నాయక్,చందర్ నాయక్, లింబియా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

---



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందజేత

**జయభేరి, చింతపల్లి, ఫిబ్రవరి 06:**

మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్, పెన్నులను అందజేసినట్లు పూర్వ విద్యార్థి ఎండి. షబ్బీర్ (ఏఆర్ కానిస్టేబుల్) తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని దాదాపు 60 మంది విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ గతంలో ఇదే పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకుని ప్రస్తుతం నల్లగొండ జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మరికొద్ది రోజుల్లో రానున్న పది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు చిరు కానుకగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు

---

## సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని గ్రామస్తుల ధర్నా



**జయభేరి, చింతపల్లి, ఫిబ్రవరి 06:**

మండలంలోని కుర్మేడ్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం అవుతున్న సెల్ టవర్ పనులను నిలుపుదల చేయాలని కోరుతూ ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపిడిఓ సుజాత లకు గ్రామస్తులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా టవర్ల నిర్మాణం జరుగుతుండడం సమంజసం కాదన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులకు వంద మీటర్ల దూరంలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టాలని స్పష్టంగా నిబంధనలున్నప్పటికీ గ్రామం మధ్యలో పాఠశాలకు, నివాసిత ప్రాంతాల్లో సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. దీనివల్ల వృద్ధులు, చిన్నారులు, గర్భిణులపై తీవ్ర ప్రభావం చూపి చర్మ సంబంధిత, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు సెల్ టవర్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విచారణ జరిపించి నిర్మాణ పనులను నిలిపివేయాలని ఎమ్మార్వో, ఎంపిడిఓ లకు అందించిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

---

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి

- తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశం పేట మాజీ జడ్పీటీసీ



**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 06 :**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 25వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెంటయ్యను గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి తండ్రా విశాల శ్రవణ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు. ఇంటింటి ప్రచారాన్ని విస్తృతం చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు.

---

## ఎల్లంపేట్ లో తుడుం గణేష్ ప్రచారం



**జయభేరి, మేడ్చల్ :**

మున్సిపల్ ఎన్నికల్లో ఎల్లంపేట్ మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ధీమా వ్యక్తం చేశారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ 24వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నవాణిత రామకృష్ణ తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం గణేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చి పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు, నాయకులు శైలేందర్, లల్లు, పవన్, మౌనిక, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

---



## గ్రామాభివృద్ధిలో విద్యార్థుల సేవాభావం అభినందనీయం

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 06 :**

గ్రామ అభివృద్ధిలో విద్యార్థుల సేవాభావం, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల కృషి అభినందనీయమని సర్పంచ్ తునికి లక్ష్మీరామి రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ వికాస్ ప్రత్యేక ఏడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రీతి జీవన్ మాట్లాడుతూ శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఘట్కేసర్ కు చెందిన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించిన క్రీడ, సాహిత్య పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామ వికాస్ శిబిరాన్ని విజయవంతంగా ముగించడానికి సహకరించిన గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సత్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 06 :**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని లేనిచో చర్యలు తప్పవని అన్నారు. అనంతరం గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు ఆటోమేటిక్ టైమర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరు ఆఫ్ లకు గాను మూడు ట్రయల్ రన్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా కిషన్, వార్డు సభ్యులు నల్లరాజు, గుంటి రాజు, ధ్యాన బోయిన నవీన్, పోచయ్య, పరమేష్, నాయకులు జానపద ఆరె శేఖర్, విజయ్, పిట్టల రాజు, జేరిపోతుల పవన్, గొట్టి అజయ్, సూరబోయిన విజయ్, దానబోయిన యశ్వంత్, పిట్టల శివ, పిట్టల మణి, గాదె గిరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

## రైతు బంధు ఎగ్గొట్టిన రేవంత్

**జయభేరి, మెదక్ :**

కేసీఆర్ కరోనా సమయంలో కూడా రైతుబంధు ఆపలేదు ఎమ్మెల్యేలు, ఉద్యోగుల జీతాలు ఆపి మరీ రైతులకు డబ్బులు ఇచ్చిండని బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత హరీష్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చినంక, ఐదు పంటల్లో మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టిండు ఇప్పుడు ఎన్నికలు అయ్యాక ఇస్తా అని లంగ మాటలు మాట్లాడుతున్నాడు ఎన్నికలు అవ్వగానే సగం మంది రైతులకు రైతుబంధు ఎగ్గొట్టే కుట్రలు చేస్తున్నాడు ఇలాంటి మోసగాన్ని మళ్లీ నమ్ముదామా అని అన్నారు.

---

## ఇంటింటికి గడప గడపకు..జోరుగా కారు ప్రచారం

- పల్లెలను పట్టణాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దే - ఎమ్మెల్యే మల్లారెడ్డి..
- మున్సిపల్ పోరులో బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించి కేసీఆర్ కు కానుక ఇవ్వాలని పిలుపు





**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 6 :**

పల్లెలను పట్టణాలుగా తీర్చి దిద్దిన ఘనత మాజీ సీఎం కెసిఆర్ కే దక్కుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పొన్నాల్, మూడు చింతలపల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మౌనిక ప్రసాద్, రాజు, నీరజ్ గౌడ్, జామ్ రవి లకు మద్దతుగా నిర్వహించిన భారీ ర్యాలీలో మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పొన్నాల్ గ్రామం తనకు చాలా ఇష్టమైన గ్రామమని, ఈ గ్రామానికి వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించి ఇక్కడి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే పొన్నాల్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని , దానికి నేనే హామీ అని అన్నారు. మూడు చింతలపల్లి పరిసర గ్రామాలు కెసిఆర్ ప్రభుత్వం రాకముందు, కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక ఎలా ఉన్నాయో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. కారు కూడా రాలేని విధంగా ఉన్న గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మూడు చింతలపల్లి ని మండలంగా చేసి కేసీఆర్ చాలా అభివృద్ధి చేశారని చెప్పారు. ఇక్కడి నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ గజ్జల నగేష్, బిఆర్ఎస్ యువ నాయకులు భద్రారెడ్డి, మూడు చింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## ట్రాఫిక్ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- చటాన్ పల్లి రైల్వే గేట్ వద్ద భారీ బందోబస్తు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధిక డబ్బులు, మద్యం , సరైన పత్రాలు లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్
- 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు
- 2 కార్లు, 2ఆటోలు, 6 బైకుపై కేసులు నమోదు
- ట్రాఫిక్ సిఐ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు..




**జయభేరి, షాద్ నగర్ :**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ పోలీస్ అధికారులు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్ పల్లి రైల్వే గేట్ వద్ద శుక్రవారం పోలీసులు భారీగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. రైల్వే గేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా జరిపారు. షాద్ నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇతనికీలు జరిగాయి. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో డబ్బులు, మద్యం తరలించకుండా ఉండేందుకు ఈ తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా వాహనాల లైసెన్సులు, ఇతరత్రా తనిఖీలు జరిగాయి. ట్రాఫిక్ అధికారుల ఆధ్వర్యంలో ఈ తనిఖీలలో 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు ట్రాఫిక్ సీఐ తెలిపారు. అందులో 2 కార్లు, 2ఆటోలు, 6 బైకుపై కేసులు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ట్రాఫిక్ సిబ్బందితో దారిన వెళ్లే ఏ వాహనాన్ని వదలకుండా మద్యం, డబ్బులు, లైసెన్సు, నెంబర్ ప్లేట్ వంటి ప్రధాన అంశాలపై ఈ డ్రైవ్ ను నిర్వహించినట్లు ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

---

## శరవేగంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చండి

- ఈ అక్రమ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ మాత్రం స్పందించడం లేదు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నిర్మాణదారుడిపైన చర్యలు తీసుకోవాలి




**జయభేరి, పెద్ద అంబర్పేట్ :**

అక్రమ నిర్మాణాలు నిర్మించండి.. మాకు ముడుపులు అందించండి... అనే కోణంలోనే అధికారులు పనిచేస్తున్నారు తప్ప.. బాధ్యతగా పనిచేయడంలో విఫలం అయ్యారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బండ్లగూడ, ఆనంద నగర్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలను సహించేది లేదని చెప్పినకూడ అధికారులు అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్నారు తప్ప కనీసం అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీచేయడం లేదు. ప్రజాప్రభుత్వం ప్రజాపాలనలో అక్రమ నిర్మాణాలకు అవకాశం ఉండదు అని ముఖ్యమంత్రి చెప్పినకూడ అధికారులు అవేవి పట్టించుకోకుండా బిల్డర్ల దగ్గర భవన యజమానుల దగ్గర డబ్బులు వసూలు చేసుకొని పబ్బంగడుపుతున్నారు. ఆనంద్ నగర్ లోని సర్వే నంబర్ 40 భవన యజమాని కేవలం రెండు అంతస్తులకు మాత్రమే అనుమతులు తీసుకొని అదనంగా ఒక అంతస్తును నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు అనే విషయం ఇక్కడ స్పష్టంగా అర్థం అవుతుంది. అనుమతులు ఒకల ఉంటే నిర్మాణాలు మరోల చేపాడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్లు వసూలు వేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ముడుపులు ఇస్తే చాలు పది అంతస్తులైన కట్టుకోవచ్చు అనే ప్రశ్న వ్యక్తం అవుతుంది. మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారి చైనమైన్లపై చర్యలు తీసుకోవాలని విన్నవిన్నుకుంటున్నాం. అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్టు ఉంటున్న అధికారులపై చర్యలు తీసుకోండి. ప్రభుత్వ నియమ నిబంధలను త్రుంగలో తొక్కేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నిర్మాణదారుడిపైన చర్యలు తీసుకోండి. అనుమతులకు విరుద్ధంగా నడుస్తున్న ఈ భవనాన్ని వెంటనే టీజీబీఎస్ చట్టం ప్రకారం సీజ్ చెయ్యండి. అసలు కమిషనర్ దృష్టికి ఈ విషయం వెళ్లిందో లేదో తెలియదు కానీ, ఇప్పటికైనా దీనిని పరిగణలోకి తీసుకొని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థానికులు బాహాటంగానే విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



# కళ్లు ఆరోగ్యంగా ఉండి కంటి చూపు మెరుగుపడాలంటే..

పూర్వం మనుషులకు వయస్సు మీద పడితేనే కంటి చూపు కాస్త మందగించేది. వృద్ధాప్యంలోనూ చాలా మందికి కంటి చూపు స్పష్టంగా ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులోనే చాలా మందికి కంటి చూపు మందగిస్తోంది. చిన్నారులు సైతం కళ్లద్దాలను ఉపయోగిస్తున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే కంటి చూపు మందగించడానికి ప్రధానంగా మనం తీసుకునే ఆహారమే ముఖ్య కారణమని వైద్యులు అంటున్నారు. మనం తీసుకునే ఆహారాల వల్ల కంటి చూపు దెబ్బ తింటుందని వారు చెబుతున్నారు. అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను ప్రస్తుతం చాలా మంది తింటున్నారు. వేపుళ్లు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, మాంసం వంటి వాటిని అధికంగా తింటున్నారు. వీటిల్లో ఉండే అనారోగ్యకరమైన కొవ్వులు రక్త నాళాల్లో పేరుకుపోతాయి. ఇవి కళ్లకు రక్త సరఫరాను తగ్గిస్తాయి. దీని వల్ల కళ్లకు కావల్సిన పోషకాలు లభించవు. దీంతో కంటి చూపు మందగిస్తుంది. ఇలా మనం తీసుకునే ఆహారాలు కంటి చూపు లోపించేందుకు కారణమవుతున్నాయి.

### ఈ ఆహారాలు మానేయాలి..

వైట్ బ్రెడ్, పాస్తా, చక్కెర పానీయాలు, బేకరీ ఆహారాలను తీసుకుంటే షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. దీర్ఘకాలంలో షుగర్ లెవల్స్ అధికంగా ఉంటే కళ్లలో ఉండే రెటీనాలోని చిన్నపాటి రక్తనాళాలు దెబ్బ తింటాయి. దీని వల్ల డయాబెటిక్ రెటినోపతి వస్తుంది. దీంతో క్రమంగా కంటి చూపు మందగిస్తుంది. ఈ ఆహారాలు కూడా కంటి చూపు దెబ్బ తినేందుకు కారణం అవుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ఉప్పును కూడా అధికంగా తీసుకుంటున్నారు. దీని వల్ల బీపీ పెరిగితే కంటి రెటీనాపై ప్రభావం పడుతుంది. దీర్ఘకాలంలో ఇది కళ్లలో ద్రవాలు పేరుకుపోయేలా చేస్తుంది. దీని కారణంగా కళ్ల చుట్టూ వాపులకు గురవుతాయి. ఇది కూడా కంటి చూపుపై ప్రభావం చూపిస్తుంది. మద్యం అధికంగా సేవించే వారు తరచూ డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు. దీని వల్ల కళ్లు తరచూ పొడిబారుతుంటాయి. దీర్ఘకాలంలో ఇది కంటి చూపు మందగించేందుకు, కళ్లలో శుక్లాలు ఏర్పడేందుకు కారణం అవుతుంది. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కంటి చూపు మందగిస్తుంది.

### వీటిని తీసుకోవాలి..

కంటి చూపు పెరిగేలా చేసేందుకు కూడా మనం ఆహారాలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుంది. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి.

ఇవి కంటి సమస్యలను తగ్గిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. పాలకూర, తోటకూర, పుదీనా, కొత్తిమీర వంటి ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకుంటే లుటీన్, జియాజాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి హానికర కిరణాల బారి నుంచి కళ్లను రక్షించడమే కాదు, కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తాయి. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. నారింజ, క్యారెట్లు, చిలగడ దుంపలు, గుమ్మడికాయలను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది. మన శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. దీని వల్ల కంటి చూపు పెరుగుతుంది. ముఖ్యంగా కళ్లలోని కార్నియా సురక్షితంగా ఉంటుంది. రేచీకటి తగ్గుతుంది.

### ఇవి కూడా మేలు చేస్తాయి..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కళ్ల రెటీనాను సంరక్షిస్తాయి. కళ్లు పొడిబారకుండా చూస్తాయి. కళ్లలో ఎప్పుడూ ద్రవాలు ఉండేలా చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. ఇవి కళ్లలో ఉండే రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆయా రక్త నాళాలు వాపులకు గురికాకుండా చూస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటాయి. బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలలో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. విటమిన్ ఇ వల్ల కళ్లలోని కణాలు సురక్షితంగా ఉంటాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల ఆరోగ్యానికి కోడిగుడ్లు, పప్పు దినుసులు, శనగలు వంటి ఆహారాలను కూడా తినవచ్చు. వీటిల్లో ఉండే ప్రోటీన్లు కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను రోజూ తీసుకుంటూ ఉంటే కళ్లకు జరిగే నష్టాన్ని నివారించవచ్చు. కంటి చూపు మెరుగు పడి కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.



# ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రం, ఆరోగ్యం

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

### కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..


కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

### ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

### బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది కిడ్నీలను శుభ్రం చేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. కిడ్నీల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. అదే విధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.



# మీ జుట్టు వేగంగా.. బలంగా పెరగాలంటే...

**శరీరానికి పూర్తి ప్రొటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.**

**జుట్టు పెరుగుదలకు సూపర్ ఫుడ్స్:** జుట్టు వేగంగా పెరగడానికి పోషకాహారం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. సరైన ఆహారం లేకపోవడం, ఒత్తిడి, మారుతున్న జీవనశైలి కారణంగా జుట్టు రాలడం సమస్య వేగంగా పెరుగుతోంది. పరిశోధన ప్రకారం, మన జుట్టులో 90శాతం ప్రోటీన్ అంటే కెరాటిన్‌తో తయారవుతుంది. శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు.

1. **గుడ్లు** – గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. జుట్టు నిర్మాణానికి ప్రోటీన్ అవసరం. అంటే కెరాటిన్. బయోటిన్ జుట్టును బలపరుస్తుంది. దాని కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తుంది. జింక్ నెత్తిమీద చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
2. **పాలకూర** – పాలకూరలో ఫోలేట్‌తో పాటు ఇనుము, విటమిన్ ఎ, సి ఉంటాయి. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడం ద్వారా ఇనుము జుట్టు మూలాలను బలపరుస్తుంది. విటమిన్ ఎ, సి తలపై సహజ నూనె అంటే సెబమ్ ఏర్పడటానికి సహాయపడతాయి. ఇది జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది.
3. **బెర్రీలు** – స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కణాలను ఫ్రీరాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. జుట్టు విచ్ఛిన్నతను నిరోధించే కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి.
4. **చేపలు** – సాల్మన్, సార్డిన్ వంటి చేపలలో ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి, ప్రోటీన్లు లభిస్తాయి.. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. కొత్త జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తాయి. ఒమేగా3 జుట్టు పొడిగా మారడానికి అనుమతించదు.
5. **వాల్‌నట్స్** – వాల్‌నట్స్ ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, బయోటిన్‌లకు చాలా మంచి మూలం. అవి జుట్టు కణాలలో వాపును తగ్గిస్తాయి. బలాన్ని పెంచుతాయి. బయోటిన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.
6. **క్యారెట్లు** – క్యారెట్లలో బీటాకెరోటిన్, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టుకు సహజమైన మెరుపును తెస్తాయి. విటమిన్ ఎ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు విరిగిపోకుండా, రాలకుండా నిరోధిస్తుంది.
7. **విత్తనాలు** – గుమ్మడికాయ, అవిసె, చియా వంటి విత్తనాలలో జింక్, ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తాయి.
8. **బీన్స్** – బీన్స్ వంటి ఆహారాలు అంటే కిడ్నీ బీన్స్, చిక్‌పీస్, బ్లాక్ ఐడ్ బఠానీలు ప్రోటీన్, ఐరన్, బయోటిన్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శాఖాహారులకు జుట్టుకు ఉత్తమమైన ఆహారాలు.
9. **చిలగడదుంప** – చిలగడదుంపలో బీటాకెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఇది తల చర్మం సహజ తేమను కూడా నిర్వహిస్తుంది.





## 'జన నాయగన్' రిలీజ్‌కు గ్రీన్ సిగ్నల్

తమిళ సినీ పరిశ్రమలో ఇళయ దళపతి విజయ్ నటించిన తాజా చిత్రం 'జన నాయగన్' విడుదలకు సంబంధించిన అనిశ్చితి తొలగే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రం మొదట జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉండగా సెన్సార్ సమస్యల కారణంగా వాయిదా పడింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) చిత్రంలోని కొన్ని సన్నివేశాలు, డైలాగ్‌లపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో సర్టిఫికెట్ నిలిచిపోయింది. మీడియాలో వచ్చిన సమాచారం ప్రకారం సుమారు 24 కట్స్ సూచించగా, చిత్ర యూనిట్ మార్పులు చేసి మళ్లీ సమర్పించినప్పటికీ తక్షణ స్పందన రాకపోవడంతో నిర్మాతలు కోర్టును ఆశ్రయించారు. మొదట మద్రాస్ హైకోర్టును ఆశ్రయించిన నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్‌కు అనుకూల స్పందన రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే సుప్రీంకోర్టు సూచన మేరకు ఈ వివాదం మళ్లీ మద్రాస్ హైకోర్టుకే వెళ్లడంతో అక్కడ విచారణ కొనసాగింది. తాజాగా చిత్ర యూనిట్ సెన్సార్ బోర్డ్‌కి కొత్త వర్షన్ సమర్పించి కోర్టు కేసులని ఉపసంహరించుకోవాలని నిర్ణయించిందని సినీ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది. మూవీని ఫిబ్రవరి 20న విడుదల చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే టాక్ వినిపిస్తుంది. మరి దీనిపై చిత్ర బృందం అధికారిక ప్రకటన ఎప్పుడు విడుదల చేస్తుంది అనేది చూడాలి.'జన నాయగన్' సినిమా రాజకీయ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందింది. తెలుగులో ఘన విజయం సాధించిన 'భగవంత్ కేసరి' కథను ఆధారంగా తీసుకుని తమిళ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా పలు మార్పులు చేసి రూపొందించారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహించగా, కన్నడకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ, జగదీష్ పళనిస్వామి, లోహిత్ ఎన్‌కేలు నిర్మించారు.

ఈ సినిమాలో పూజా హెగ్డే, మమితా బైజు, బాబీ డియోల్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాశ్ రాజ్, ప్రియమణి, సునీల్, రెబా మోనికా జాన్, బాబా భాస్కర్, రేవతి తదితరులు కీలక పాత్రలు పోషించారు. సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రదీప్ ఈ. రాఘవ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ సమకూర్చారు. సెన్సార్ వివాదాలు తొలగి అధికారిక ప్రకటన వెలువడితే 'జన నాయగన్' విడుదలపై నెలకొన్న అనిశ్చితి పూర్తిగా తొలగే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## యాక్షన్ మోడ్‌లో కేరళ భామ



ఇన్నాళ్లూ అందం, అభినయంతో ఆకట్టుకున్న మలయాళమందారం సంయుక్త మీనన్ ఇప్పుడు యాక్షన్ మోడ్‌లోకి మారింది. ప్రస్తుతం ఆమె 'ది బ్లాక్ గోల్డ్' అనే లేడీ ఓరియెంటెడ్ పానిండియా యాక్షన్ డ్రామాలో నటిస్తున్న విషయం విదితమే. ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌ని ఆమె డూప్ లేకుండా చేస్తూ చిత్రయూనిట్‌ని ఆశ్చర్యానికి లోను చేస్తున్నది. ఈ విషయాన్ని గురువారం ఓ ప్రకటన ద్వారా చిత్రయూనిట్ తెలియజేశారు. గాయాలను సైతం పట్టించుకోకుండా సంయుక్త చేస్తున్న పోరాటాలు ఈ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని, సంయుక్త కెరీర్‌లోనే ఈ సినిమా ప్రత్యేకంగా నిలువనున్నదని ప్రకటనలో వారు పేర్కొన్నారు. ఈ సమ్మర్‌లోనే తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో పానిండియా స్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రంలో నాజర్, మురళీశర్మ, రావు రమేశ్, మనీష్ వాద్వా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## జీవితంలో ఎక్కువ ప్రాధాన్యం దానికే..!



మీనాక్షి చౌదరి కెరీర్ ప్రారంభంలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఇప్పుడు ఆమె టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా ఎదిగింది. ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడంతో నిర్మాతలకు ఆమె ఒక లక్కీ ఛామ్‌గా మారింది. వరుస అవకాశాలు ఆమె తలుపు తడుతుండటంతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ కెరీర్ పరంగా సాఫీగా సాగిపోతోంది. ముఖ్యంగా మీనాక్షి చౌదరిని 'సంక్రాంతి క్వీన్' అని పిలవడంలో తప్పు లేదు. గత ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఆమె, ఈ ఏడాది కూడా అదే మ్యాజిక్ రిపీట్ చేసింది. ఈ సంవత్సరం 'అనగనగా ఒక రాజు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మరో సూపర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. పండగ సీజన్‌లో ఆమె సినిమా ఉంటే చాలు అది హిట్ గ్యారంటీ అనే అభిప్రాయం ప్రేక్షకుల్లో బలంగా నాటుకుపోయింది. అందుకే ఈ భామకు వరుసగా పెద్ద ప్రాజెక్టులు దక్కుతున్నాయి.



## షాహిద్‌తో మరో సినిమా

అగ్ర కథానాయిక రష్మిక మందన్న ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉంది. ముఖ్యంగా హిందీలో గత ఏడాది ఛావా, థామా వంటి భారీ హిట్స్‌తో రేసులో దూసుకుపోయింది. ప్రస్తుతం ఈ భామ హిందీలో షాహిద్‌కపూర్‌తో కలిసి 'కాక్‌టెయిల్ 2' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ఈ జోడీ మరో భారీ సినిమాలో భాగం కాబోతున్నట్లు తెలిసింది. 'బధాయి హో' 'మైదాన్' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అమిత్ రవీంద్రనాథ్ శర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్‌లో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'మైసా'లో నటిస్తున్నది. ఇదిలావుండగా విజయ్ దేవరకొండరష్మిక మందన్న ఈ నెలలోనే వివాహబంధంతో ఒక్కటి కాబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. 26న రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లో ఈ జంట పెళ్లిపీటలెక్కబోతున్నట్లు సమాచారం.

## సమ్మర్ 2026పై మెగా ముద్ర..

### వరుసగా ఐదు సినిమాలతో మెగా ఫ్యామిలీ దూకుడు



సంక్రాంతి 2026 సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్నారు. పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. సంక్రాంతి సీజన్ ముగియడంతో ఇప్పుడు సినీ ప్రేక్షకుల దృష్టంతా సమ్మర్ సీజన్‌పై పడింది. ఈ నేపథ్యంలో పెద్ద సినిమాలన్నీ వరుసగా వేసవి విడుదలలకు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం పరిస్థితులు గమనిస్తే సమ్మర్ 2026పై మెగా ఫ్యామిలీ డామినేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సినిమాలు మెగా కుటుంబం నుంచి విడుదలకు రెడీ అవ్వడం విశేషం. అందులో మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ వంటి టాప్ హీరోల సినిమాలు కూడా ఉండటంతో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సమ్మర్ సీజన్‌కు శ్రీకారం చుట్టేది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అనే చెప్పాలి. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ తరువాత మెగా డాటర్ నిహారిక నిర్మాతగా ఉన్న 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. సంగీత్ శోభన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ ఫాంటసీ-హారర్ కామెడీ జానర్‌లో రాబోతోంది. తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సమయం మొదలవుతుంది. ఆయన హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా మంచి హైప్ ఉంది. భారీ బడ్జెట్, భారీ అంచనాలతో ఈ చిత్రం సమ్మర్ హైలైట్‌గా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇక మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం 'విశ్వంభర'. దర్శకుడు వశిష్ట రూపొందిస్తున్న ఈ పాన్ ఇండియా ఫాంటసీ డ్రామా భారీ గ్రాఫిక్స్‌తో జూలైలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. విజువల్ వండర్‌గా నిలిచే అవకాశమున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న 'కొరియన్ కనకరాజు' కూడా సమ్మర్ బరిలోకి దిగుతోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినోదాత్మక అంశాలతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఇలా ఒకే సమ్మర్ సీజన్‌లో మెగా ఫ్యామిలీ నుంచి వరుసగా ఐదు సినిమాలు విడుదల కావడం టాలీవుడ్‌లో అరుదైన విషయంగా మారింది. బాక్సాఫీస్ వద్ద ఈ మెగా సినిమాలు ఎలాంటి ఫలితాలను సాధిస్తాయో, ప్రేక్షకులు ఏ చిత్రానికి ఎక్కువ ఆదరణ చూపిస్తారో అనేది ఆసక్తికరంగా మారింది. ఈ వేసవి నిజంగా "మెగా సమ్మర్"గా నిలిచే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**